
# అత్యవసర పరిస్థితుల్లో సంసిద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్



అమరావతి, మే12 (తెలుగుప్రభ): ఎమర్జెన్సీ సమయాల్లో చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర మార్గదర్శకాలను అనుసరించి అత్యవసర పరిస్థితుల్లో సంసిద్ధతపై మంగళ, బుధవారాల్లో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండటమే ముఖ్యమన్నారు. మంగళ వారం విజయనగరం, ఏలూరు, ప్రకాశం, వైఎస్ఆర్ జిల్లాల్లో, ఎల్లుండి పార్వతీపురం మన్యం, అనకాపల్లి, పశ్చిమ గోదావరి, గుంటూరు, పల్నాడు, నెల్లూరు, అన్నమయ్య, అనంతపురం జిల్లాల్లో, కాకినాడ, చిత్తూరు జిల్లాలో శుక్రవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. విపత్తుల నిర్వహణతో సంబంధం ఉన్న అన్ని విభాగాలు అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన కార్యకలాపాలతో సన్నద్ధమైనట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాల నుండి రక్షణ కల్పించడానికి, మీడియా, సోషల్ మీడియా, కమ్యూనిటీ వాలంటీర్ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా యంత్రాంగానికి సూచనలు జారీ చేయబడ్డాయని తెలిపారు. విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో స్పందించాల్సిన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా ఇప్పటికే శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, కర్నూలు, తిరుపతి, నంద్యాల, శ్రీ సత్యసాయి జిల్లాలో(12) మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించినట్లు వెల్లడించారు.సంక్షోభ సమయాల్లో పౌరులు ఎలా స్పందిస్తే ప్రమాదాలను నివారించవచ్చు, పౌరుల భద్రతపై మాక్ ఎక్సర్ సైజ్లో చూపించనున్నట్లు, అదేవిధంగా ఉద్రిక్తతల వేళ వైమానిక దాడులు, బాంబు దాడులు, మంటల వ్యాప్తి జరిగితే వాటి నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలన్న విషయంపై ప్రజలకు తెలియజేయనున్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రణాళికల పనితీరును, సైరన్ మోగిన వెంటనే ప్రతి ఒక్కరూ లైట్లు ఆర్పివేసి, కర్టెన్లు మూసేసి ఇంట్లో, సురక్షితమైన ప్రాంతాల్లో దాక్కోవాలో, యుద్ధ పరిస్థితుల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎదురైతే, వారిని ఆసుపత్రులకు ఎలా తరలించాలనే విషయాల విన్యాసాలు సహాయక బృందాలు ప్రదర్శిస్తారని వివరించారు. అత్యవసర కార్యకలాపాలతో సంబంధం ఉన్న అన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయంతో మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ, పోలీస్, మెడికల్, హెల్త్, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులు, అగ్నిమాపక సేవలు, పవర్, ఆపదమిత్ర వాలంటీర్లు, సివిల్ డిఫెన్స్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ, నేవీ, కోస్ట్ గార్డ్, ఇతర అధికారులు మాక్ ఎక్సర్‌సైజ్ లో పాల్గొంటారని తెలిపారు.

# కుట్టు మిషన్ల పేరుతో కూటమి ప్రభుత్వం దోపిడి

## వైసీపీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి




రావులపాలెం, మే 12 (తెలుగుప్రభ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో టీడీపీ కుట్టుమిషన్లు స్కాంపై అమలాపురంలో వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సోమవారం గడియార స్తంభం సెంటర్లో కుట్టుమిషన్ల వ్యవహారంపై నిరసన కార్యక్రమం నిర్వహించిన వైఎస్ఆర్సీపి శ్రేణులు ఈ కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ , అమలాపురం పార్లమెంటరీ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ మంత్రి విశ్వరూప్, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, పిల్లి సూర్యప్రకాష్, పినిపే శ్రీకాంత్, గన్నవరపు శ్రీనివాసరావు, మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేల్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ, జడ్పీ చైర్మన్ విపత్తి వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి , పితాని బాలకృష్ణ, జిల్లా ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ నూతన మేనేజర్‌గా శ్రీనివాసన్

గుంటూరు, మే12 (తెలుగుప్రభ): చీరాల మున్సిపల్ నూతన మేనేజర్ గా సిహెచ్ శ్రీనివాసన్ సోమవారం ఉద్యోగ బాధ్యతల స్వీకరించారు. మార్కాపురం మున్సిపల్ మేనేజర్ గా పనిచేసిన ఈయన బదిలీపై చీరాల వచ్చారు గతంలో కందుకూరు ఇన్చార్జి కమిషనర్‌గా పనిచేసిన అనుభవం ఈయనకు ఉన్నది. వివిధ ప్రాంతాల్లో మేనేజర్ గా పని చేస్తూ తాజాగా మార్కాపురం నుండి చీరాల వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను టీపీఓ రామకృష్ణ, స్థానిక మున్సిపాలిటీ ఉద్యోగులు ఆయనను అభినందించారు.

ఈ సందర్భంగా శ్రీనివాసన్ మాట్లాడుతూ చీరాల మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడానికి అడ్మినిస్ట్రేషన్ పరంగా అధికారులను ఉద్యోగులను అందరిని కలుపుకొని తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

**Altum Credo Home Finance**

**ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: అంతస్తు నెం. 7, కల్పతరు ఇన్ఫినియా, వాక్డేవాడి, శివాజీనగర్, పూణే - 411005. మహారాష్ట్ర (ఇండియా).

**అనుబంధం IV – స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("SARFAESI యాక్టు, 2002") క్రింద ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎసిహెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల లోపల నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా ఈ దిగువ తెల్పిన రుణగ్రహీత(లు) / సహ రుణగ్రహీత(లు) / గ్యారంటార్ (లు) (ఇకమీదట ఉమ్మడిగా "రుణగ్రహీతలు"గా వ్యవహరించబడతారు) తిరిగి తెల్పిన మొత్తాలు చెల్లించ వలసినదిగా కోరుతూ కంపెనీ యొక్క అధీకృత అధికారిచే డిమాండ్ నోటీసు /లు) జారీచేసినారు. రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ ఈ దిగువ వివరించిన ఆస్తి యొక్క లాంఛనప్రాయ / భౌతిక స్వాధీనతను చేపట్టినారు. హామీ గల ఆస్తులను విడిపించుకొనడానికి అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (8) రుణగ్రహీతల యొక్క దృష్టికి కోరడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎవ్వరూ ఏవిధంగా వ్యవహరించరాదు. ఒకవేళ వ్యవహరిస్తే అసలు వడ్డీతో పాటు ఈ దిగువ తెల్పిన మొత్తం కొరకు ఎసిహెచ్ఎఫ్ఎల్ యొక్క ఛార్జీకి లోబడి ఉండగలదు.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) & గ్యారంటార్(లు) పేరు, రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం (రూ.లలో) | స్వాధీనత తేది |
|---|---|---|
| 1) రామిరెడ్డి గోగిరెడ్డి (దరఖాస్తుదారు) 2. నిర్మల గోగిరెడ్డి (సహ-దరఖాస్తుదారు) LAN : S153204000010 | 08/02/2025 రూ. 8,82,007.74/- (ఎనిమిది లక్షల ఎనభై రెండు వేల ఏడు రూపాయలు మరియు డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) ఎన్‌పిఏ: 29/01/2025 | 07/05/2025 |

**సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., క్రోసూరు సబ్ జిల్లా, అచ్చంపేట మండలం, అచ్చంపేట గ్రామ పంచాయతీ, అచ్చంపేట గ్రామకంఠం, ఛామర్రు, సర్వే నెం. డి.నెం: 320, డోర్ నెంబరు: 1-71 దగ్గర, అసెస్‌మెంట్ నెం: 100, విస్తీర్ణం: 60-5 చ.గ.లు అన్ని ప్రవేశ హక్కులతో ఖాళీ సైట్ పీస్ & పార్సిల్ పూర్తిగా. సరిహద్దులు: **తూర్పు వైపు:** బత్తుల శ్రీను ఇల్లు, **పడమర వైపు:** పంచాయతీ రోడ్డు మరియు దక్షిణం వైపు, **దక్షిణం వైపు:** గోగిరెడ్డి రామాంజిరెడ్డి ఆస్తి మరియు ఉత్తరం వైపు, **ఉత్తరం వైపు:** అవ్వారు లక్ష్మి ఇల్లు.

**రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లకు చట్టబద్ధమైన ప్రకటన**

రుణగ్రహీత(లు) / సహ రుణగ్రహీత(లు) / గ్యారంటార్ (లు)కు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఆస్తిని ఏదేని సమయమున బహిరంగ వేలం/ టెండర్ల ద్వారా విక్రయించబడుతుందని హెచ్చరించడమైనది మరియు సెక్యూరిటీ (ఇంటరెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 6, 8 & 9 క్రింద నోటీసుగా దీనిని భావించవలెను.

తేది : 13.05.2025
ప్రదేశం: గుంటూరు
సం/-
అధీకృత అధికారి
ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎసిహెచ్ఎఫ్ఎల్)


# మజ్జిగ, చలివేంద్రం ప్రారంభం



రావులపాలెం, మే 12 (తెలుగుప్రభ) : తహసీల్దార్ కార్యాలయం వద్ద రిటైర్డ్ తహసిల్దార్ కొప్పిశెట్టి దుర్గారావు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో అధిక ఉష్ణోగ్రత వల్ల ఎండలు వేడిమికి బాటసారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి వారి దాహార్తిని తీర్చేందుకు రిటైర్డ్ తహసిల్దార్ కొప్పిశెట్టి దుర్గారావు ఆర్థిక సహకారంతో వారి చిన్న కుమారుడు కొప్పిశెట్టి శశికాంత్ జ్ఞాపకర్థం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ నిత్యం తహసిల్దార్ కార్యాలయానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారని వారి దాహార్తిని తీర్చేందుకు సుమారు ఐదు సంవత్సరాలుగా ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని నేటి నుండి ఎండలు తగ్గే వరకు ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం తహసిల్దార్ బి ఎం ముక్తేశ్వర రావు, రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ) జక్కంపూడి వెంకటస్వామి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కోట సోమేశ్,పడాల బుల్లి కొండా రెడ్డి, కోట వెంకటేశ్వరరావు,కుడిపూడి వెంకటరమణ,కోనాల అంబేద్కర్,గుర్రాల నాగభూషణం,పసుపులేటి రాధాకృష్ణ, సాధనాల శ్రీనివాసరావు, గుర్రాల రాజు,డిప్యూటీ తాసిల్దార్ నందుల శ్రీనివాసరావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సూర్యకాంతం కూటమి నాయకులు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు

ఆత్రేయపురం, మే 12 (తెలుగుప్రభ) : మండలపరిధి నార్కెడిమిల్లి గ్రామంలో వేంచేసి ఉన్న గంట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా సోమవారం అమ్మవారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, కరుటూరి నరసింహారావు, కాయలు జగన్నాధం మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైసీపీ శ్రేణులపై దాడులు తప్ప సాధించిందేమిటి

## జక్కంపూడి రాజా



కాకినాడ, మే12 (తెలుగుప్రభ): వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేవూ లేదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. మాజీ మంత్రి విడుదల రజనీపై పోలీసులు వ్యవహారించిన తీరుపై మండిపడ్డ ఆయన.. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండని, వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేవూ లేదు. విడుదల రజనీపై పోలీసులు వ్యవహారించిన తీరు దారుణం. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండి. వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలి. ఎన్నికల్లో హావూ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుపై దృష్టి పెట్టండి. తల్లికి వందనం, ఉచిత బస్సు అంటూ పథకాలకు చరమగీతం పలికారు' అని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తూర్పుగోదావరి జిల్లాలో మాట్లాడుతూ మండిపడ్డారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ శ్రేణులను అణిచివేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజ్యాంగాన్ని చూస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్సు కూడా ఆవేదన చెందుతుంది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. అరెస్టుల విషయంలో పోలీసులు తమను తాము ప్రశ్నించుకోవాలి. మాజీమంత్రి విడదల రజనీ విషయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హావూలను ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదు. రానున్న ఎన్నికలలో వైసీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జక్కంపూడి రాజా పేర్కొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ




అమరావతి, మే12 (తెలుగుప్రభ): అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో కేవలం 9 నెలల్లో ముఖ్యమంత్రి సహాయనిది నుండి 332 మందికి గాను 2,46,69,602 కోట్లు అందించినట్లు మంత్రి అన్నారు. 304 మందికి 1,94,22,029, కోట్లు, మరియు 28 మందికి గాను ఎల్, ఓ, సి, రూ, 52,47,573 లక్షలు అందించామని తెలిపారు. ఆనారోగ్యంతో బాధపడుతున్నావారి కుటుంబాలకు చికిత్స కోసం ఆర్ధికసహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రివర్యులు కొలుసు పార్థసారధి గారి దృష్టికి తీసుకురాగా మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎల్, ఓ, సి, లు, రూ,52,46,68,602 లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది నుండి సుమారు రూ.2 కోట్లు చెక్కులు బాధితులకు అందించమన్నారు. ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథికి, ముఖ్యమంత్రి సహాయ నిధినుండి చెక్కులు అందుకొన్న బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారన్నారు, గత ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా తుంగలో తొక్కిందని కూటమి ప్రభుత్వం పేదల వైద్యం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యపరికరాలు,నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు,అంతే కాక గతంలో వైద్యం చేయించుకున్న మెడికల్ బిల్స్ ఉంటే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం అందిస్తానని నేరుగా నన్ను కలిసి ఆర్థిక సహాయం పొందవచ్చు అన్నారు, వైద్యం కోసం ఎమర్జెన్సీ సమయంలో నేరుగా నాతో మాట్లాడి ప్రభుత్వం నుండి మెరుగైన వైద్య సేవలు పొందాలని మంత్రి తెలిపారు,ఏ ఒక్క పేదవాడు డబ్బులు లేక మెరుగైన వైద్యానికి దూరం కకూడదనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు,

# బైక్‌ను ఢీకొట్టిన లారీ: మహిళ మృతి

గుంటూరు, మే12 (తెలుగుప్రభ):బైక్ పై ప్రయాణిస్తున్నవారిని వెనుక వైపు నుండి దూసుకువచ్చిన లారీ ఒక్కసారిగా ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన చీరాల ఒంగోలు 216 జాతీయ రహదారిలో చిన్నగంజాం మండలం ఎం3 రెస్టారెంట్ వద్ద సోమవారం జరిగింది. అందిన వివరాల మేరకు వంట పని చేస్తున్న ఓ వ్యక్తి మరో మహిళ బైక్ పై చిన్న గంజాం నుండి చీరాలకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో అదే మార్గంలో ప్రయాణిస్తున్న లారీ అతివేగంగా ప్రయాణిస్తూ ద్విచక్ర వాహనాన్ని క్రాస్ చేస్తూ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ పై ఉన్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. వాహనం నడుపుతున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.

సమాచారం అందుకున్న పోలీసులు, చిన గంజం తాసిల్దార్ ప్రభాకర్ రావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రగాయాలతో ఉన్న వ్యక్తిని చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు హైవే అంబులెన్సు ద్వారా తరలించారు. ప్రస్తుతం ఆ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న వ్యక్తి చేతపై సాహు అనే పచ్చబొట్టు ఉంది. పోలీసులు లారీ డ్రైవరును అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**Omkara Assets Reconstruction Pvt. Ltd.**
OMKARA ASSETS RECONSTRUCTION PRIVATE LIMITED
నమోదిత కార్యాలయం: 9, ఎం.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ - 641607, ఫోన్ నెం: 04212221144, కార్పొరేట్ ఆఫీస్: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.జి. గద్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబాయి-400028, టెలి: 022-26544000/9323642445/9167490977

(అనుబంధం-IV-A) (రూల్ 8(6) నిబంధన చూడుడు — ఇ-వేలం తేది: 20.06.2025

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సాధారణ ప్రజానీకము మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/గ్యారంటార్/తనఖాదారు **మెస్సర్స్ మిధున అగ్రో క్యాష్యూ ప్రాసెసింగ్ (రుణగ్రహీత), శ్రీ నటరాజన్ చంద్ర ప్రభు (రుణగ్రహీత), శ్రీ పచ్చిగళ్ల భావనారాయణ (గ్యారంటార్), శ్రీ మచ్చ అప్పారావు (గ్యారంటార్) మరియు శ్రీమతి రేహుల కుమారి (గ్యారంటార్) (ప్రొప్రయిటర్ / తనఖాదారు/ గ్యారంటార్లు)** ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఇకమీదట హామీ గల రుణదాతకు తనఖా/ చార్జ్ చేయబడిన ఈ దిగువ వివరించిన చర/ స్థిరాస్తులు మెస్సర్స్ డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినవి. ఓంకార పిఎస్- 07/2023-24 ట్రస్టీగా వ్యవహరించే మరియు కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.జి. గద్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబాయి- 400028లో కార్పొరేట్ కార్యాలయం మరియు 9 ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగునగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607 వద్ద నమోదిత కార్యాలయం కలిగి ఉండి సెక్యూరిటైజేషన్ మరియు అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా భారతీయ రిజర్వు బ్యాంక్‌తో నమోదై మరియు కంపెనీల చట్టం 1956 క్రింద ఏర్పాటు కాబడిన కంపెనీ మెస్సర్స్ ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఒఏఆర్‌పిఎల్)నకు ఈ దిగువ తెల్పిన రుణగ్రహీత(లు) మరియు సహ రుణగ్రహీత(లు) యొక్క బకాయి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది 30.11.2023 ప్రకారం ది లక్ష్మి విలాస్ బ్యాంక్ లిమిటెడ్ (ప్రస్తుతం డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్)నకు అసైన్ చేయబడినది. హామీ గల రుణదాత యొక్క అధీకృత అధికారిచే హామీ ఆస్తి(ల) యొక్క భౌతిక స్వాధీనత చేపట్టబడినది మరియు సదరు ఆస్తి(లు) ఈ దిగువ తెల్పిన రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(లు)/ తనఖాదారు (లు) నుండి హామీ గల రుణదాతకు బకాయి ఉన్న ఈ దిగువ తెల్పిన బకాయిలు రాబట్టుకోవడానికి ఈ దిగువ తెల్పిన తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "అక్కడ ఏముందో అది", "అక్కడ ఏమున్నా సరే"** ప్రాతిపదికన మీద విక్రయించబడతాయని ఇంకా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి) మరియు వివరాలు ఈ దిగువన తెలుపబడినవి.

| | |
|---|---|
| స్థిరాస్తి యొక్క వివరం: ఎన్.చంద్ర ప్రభుచే స్వంతమైన విశాఖపట్నం జిల్లా, బుచ్చియ్యపేట మండలం, చింతపాక గ్రామ పంచాయతీ, సీతయ్యపేట గ్రామం, ఆర్ & బి రోడ్డు, ఎస్.నెం. 208/9, అసెస్‌మెంట్ నెం.304, డి.నెం. 5-51 రెసిడెన్షియల్ ఇల్లు. మొత్తం విస్తీర్ణం: 5.08 సెంట్లు లేదా 244 చ.గ.లు | రిజర్వు ధర: 2900000/- ఇఎండి: 29000/- పెంపుదల విలువ: 30000 |
| ఎన్.చంద్ర ప్రభుచే స్వంతమైన రావికమతం మండలం, గొంప గ్రామం మరియు గ్రామ పంచాయతీ, పట్టా నెం. 589717, తాలూకా నెం. 763, ఎస్.నెం. 204/14 మరియు పట్టా నెం. 519375 తాలూకా నెం. 785, ఎస్.నెం. 204/15 ఫ్యాక్టరీ & భూమి భవనం. మొత్తం విస్తీర్ణం: 1.35 సెంట్లు లేదా 6534 చ.గ.లు. | రిజర్వు ధర: 12900000/- ఇఎండి: 1290000/- పెంపుదల విలువ: 150000 |
| ఎన్.చంద్ర ప్రభుచే స్వంతమైన విశాఖపట్నం జిల్లా, రావికమతం మండలం, మూరపాక గ్రామం & గ్రామ పంచాయతీ, సాయిప్రియ లేఔట్ ఎదురుగా, పట్టా నెం. 669775, తాలూకా నెం. 862, ఎస్.నెం. 2/14, 2/15, 2/16 వద్ద గల ఖాళీ సైట్. మొత్తం విస్తీర్ణం: 50.25 సెంట్లు లేదా 2420 చ.గ.లు. | రిజర్వు ధర: 4700000/- ఇఎండి: 470000/- పెంపుదల విలువ: 50000 |
| ఎన్.చంద్ర ప్రభుచే స్వంతమైన విశాఖపట్నం జిల్లా, రావికమతం మండలం, మూరపాక గ్రామం & గ్రామ పంచాయతీ, సాయిప్రియ లేఔట్ సమీపాన, పట్టా నెం. 674629, తాలూకా నెం. 872, ఎస్.నెం. 6-3ఎ వద్ద గల ఖాళీ సైట్. మొత్తం విస్తీర్ణం: 91.00 సెంట్లు లేదా 4404.40 చ.గ.లు. | రిజర్వు ధర: 7400000/- ఇఎండి: 740000/- పెంపుదల విలువ: 74000 |
| ఎన్.చంద్ర ప్రభుచే స్వంతమైన విశాఖపట్నం జిల్లా, బుచ్చియ్యపేట మండలం, చింతపాక గ్రామం & గ్రామ పంచాయతీ, పట్టా నెం. 249478, తాలూకా నెం. 378, ఎస్.నెం. 208/9, 208/9ఎ-2 వద్ద ఖాళీ సైట్. మొత్తం విస్తీర్ణం: 74 సెంట్లు లేదా 3581 చ.గ.లు | రిజర్వు ధర: 5500000/- ఇఎండి: 550000/- పెంపుదల విలువ: 60000 |
| ఎన్.చంద్ర ప్రభుచే స్వంతమైన విశాఖపట్నం జిల్లా, బుచ్చియ్యపేట మండలం, చింతపాక గ్రామం & గ్రామ పంచాయతీ, పట్టా నెం. 325923, తాలూకా నెం.23, ఎస్.నెం. 208/3, వద్ద గల సైట్. మొత్తం విస్తీర్ణం: 71 సెంట్లు లేదా 3436 చ.గ.లు | రిజర్వు ధర: 6200000/- ఇఎండి: 620000/- పెంపుదల విలువ: 62000 |
| 30.04.2025 నాటికి రూ. 66836018 (అరు కోట్ల అరవై ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) స్వాధీనత తేది: 13.03.2024 I తనిఖీ తేది: 10.06.2025 | డిమాండ్ ప్రకటన తేది: 03.03.2020 |

ఇఎండి చెల్లింపుకు ఆఖరు & బిడ్ ఫారం సమర్పణకు చివరి తేది: 19-06-2025న సా. 6.00 గం.ల వరకు

వేలం తేది: 20-06-2025 I సమయం: మ.3.00 - సా.05.00


**షరతులు & నిబంధనలు:** 1. వేలం ఒఏఆర్‌పిఎల్ యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గురుగావ్ ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకాల యొక్క సాధారణ షరతులు మరియు నిబంధనలు కలిగి ఉన్న ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ వెబ్‌సైట్ https://www.bankeauctions.comలో లభిస్తుంది (సపోర్టు మెయిల్ ఐడి support@ bankeauctions.com సపోర్టు మొబైల్ నెం. +91-7291981124/25/26) **2.** బయానా దాఖలు చేసి లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, అప్‌లోడింగ్ డేటా, బిడ్ దాఖలు ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలగు వాటిలో సహాయం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు ఇ-ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టెలి హెల్ప్‌లైన్: +91-7291981124/25/26, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com లేదా శ్రీ భవిక్ పాండ్యా, మొబైల్ : 8866682937, ఇ-మెయిల్ - maharashtra@c1india.com ను సంప్రదించవచ్చును. **3.** ఆస్తికి సంబంధించిన విచారణ కోసం లేదా ఆస్తి షెడ్యూల్ తనిఖీ కోసం ఆసక్తి గల వారు సంబంధిత అధీకృత అధికారి- **శ్రీ అశిష్ నంగియా (మొబైల్ - +91-9323642445), ఇ-మెయిల్: ashish.nangia@omkaraarc.com** లేదా పై చిరునామాలో పని రోజులలో ఆఫీస్ వేళలలో సంప్రదించవచ్చును. **4.** అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మేరకు పై పట్టికలో తెల్పిన విధంగా మినహా ఏదేని ఆస్తిపై ఎటువంటి తెలిసిన రుణభారములు లేవు. **5.** బిడ్లు దాఖలు చేసే పాటదారులందరూ ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు చదువుకొని అర్థం చేసుకుని వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. తదుపరి సంబంధిత పార్టీ వ్యాపార లావాదేవీల నిబంధనల ప్రకారం ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్‌రప్టీ కోడ్, 2016లోని సెక్షన్ 29ఎ స్ఫూర్తికి అనుగుణంగా పాల్గొన్నారని కూడా భావించబడుతుంది. కాగోరు పాటదారులు బిడ్‌తో పాటు ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్‌రప్టీ కోడ్ 2016 సెక్షన్ 29ఎ క్రింద డిక్లరేషన్ పాటించి ఇవ్వవలసి ఉంటుంది, అలా చేయని సందర్భంలో చెల్లించిన మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు హామీ గల రుణదాత యొక్క వెబ్‌సైట్ అనగా http://omkaraarc. com/auction.php లో ఇవ్వబడిన లింక్‌ను దయచేసి చూడవలెను.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద అమ్మకం కోసం చట్టబద్ధమైన ప్రకటన**

చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, ఖర్చులు & వ్యయాలతో పాటు పైన తెల్పిన విధంగా చెల్లించవలసిన బకాయిలు చెల్లించడం ద్వారా వారు కోరుకున్న యెడల ఆస్తులను విడిపించుకొనుటకు సలహా ఇవ్వడంతో పాటు పైన తెల్పిన తేదీ మరియు సమయం వద్ద బహిరంగ వేలం ద్వారా అమ్మకం నిర్వహించుటకు సంబంధించి వారికి తెలియజేస్తూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద పైన తెల్పిన రుణ ఖాతా యొక్క రుణగ్రహీత / గ్యారంటార్‌కు ముప్పై (30) రోజుల యొక్క తప్పనిసరి నోటీసుగా దీనిని భావించవలెను. ఒకవేళ చెల్లించడంలో విఫలమైన యెడల సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(5) క్రింద నిర్దేశించిన విధంగా పద్ధతుల యొక్క ఏదేని పద్ధతి ద్వారా అధీకృత అధికారి / హామీగల రుణదాత యొక్క విచక్షణ మేరకు ఆస్తి విక్రయించబడుతుంది.

ప్రదేశం: ముంబాయి — సం/- అధీకృత అధికారి, ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
తేది: 13-05-2025 — (ఓంకార పిఎస్ 07/2023-24 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్నారు)

# జూలై 19, 20న టైప్ రైటింగ్ పరీక్షలు




గుంటూరు, మే12 (తెలుగుప్రభ): టైపురైటింగ్, షార్ట్ హ్యాండ్ పరీక్షల తేదీలను ప్రకటించినట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు కార్యదర్శి జి.వి.రామచంద్ర రావు, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ హ్యాండ్ పరీక్షను ఈ ఏడాది జూలై 12 మరియు 13వ తేదిలలో, టైప్ రైటింగ్ పరీక్షను, ఈ ఏడాది జూలై 19, 20వ తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను మే నెల చివరి వారంలో జారిచేయనున్నట్లు ఆయన చెప్పారు. పూర్తి వివరాలు మరియు పరిక్షలకు సంబంధించిన తాజా సమాచారం కొరకు అభ్యర్థులు రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ బోర్డు, మంగళగిరి, అధికారిక వెబ్ సైట్ apsbtet.ap.gov.in ను సందర్శించాలని జి.వి.రామచంద్ర రావు కోరారు.

# ఘంటసాలకు పూర్వవైభవం తీసుకొస్తాం

## ఇన్‌ఛార్జి కలెక్టర్ గీతాంజలి



అమరావతి, మే12 (తెలుగుప్రభ): కాకినాడ జిల్లాలో ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలకు పూర్వవైభవం తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పేర్కొన్నారు. సోమవారం బుద్ధజయంతి సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలలో రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బుద్ధ జయంతి మహోత్సవాలు నిర్వహించారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ముఖ్యంగా రెండు ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అందులో ఒకటి మంగినపూడి బీచ్ కాగా రెండోది బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలను అని పేర్కొన్నారు. పర్యాటక సర్క్యూట్‌లో చేర్చి బుద్ధ ప్రాజెక్టును పూర్తి చేయాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ప్రాజెక్టులో భాగంగా శయన బుద్ధ విగ్రహం, మ్యూజియం, గ్రంథాలయంతో పాటు అసంపూర్తిగా ఉన్న భవన సముదాయాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సభ అధ్యక్షత వహించి మాట్లాడుతూ అందరికి 2,569 వ బుద్ధ జయంతి శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. బోధి వృక్షం నీడన తపోదీక్ష ద్వారా తన హృదయంలో వెలిగిన జ్ఞానజ్యోతి కాంతుల్ని ప్రపంచానికి పంచాలని సత్సంకల్పంతో ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభించిన గౌతమ బుద్ధుని జన్మ దినం వైశాఖ పౌర్ణమి అని, బుద్ధుని జననం, బోధి ప్రాప్తి, మహాపరి నిర్వాణం అన్ని ఈ పౌర్ణమి నాడే సంభవించాయన్నారు. ఇదివరకు 2017 లో బుద్ధ జయంతి ఉత్సవాలను ఘంటసాల లో ఘనంగా నిర్వహించామన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు కనక మేడల రవీంద్ర కుమార్ మాట్లాడుతూ మరుగున పడిన రాష్ట్ర రాజధాని అమరావతికి పూర్వ వైభవం తీసుకుని వస్తున్న విధంగానే రాష్ట్ర ప్రభుత్వం బౌద్ధ క్షేత్రమైన ఘంటసాల ఘన చరిత్రను ప్రాచుర్యం కల్పించే ప్రాజెక్టు చేపట్టడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఘంటసాల ఘన చరిత్ర ఈ తరంతో పాటు వచ్చే తరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఘంటసాల ప్రసిద్ధమైన పట్టణం అనేందుకు ఇచ్చట నిరంతరం దొరికే నాణ్యాలు సాక్ష్యం అని గేయ రూపంలో గుర్తు చేయడం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. వచ్చే సంవత్సరం ఇదే ప్రాంతంలో గౌతమ బుద్ధ నాటకం ప్రదర్శిస్తామన్నారు. ఈ సందర్భంగా ధమ్మవసి తీయగూర సోతా రామం, రచించిన గౌతమ బుద్ధ నృత్యరూపకం పుస్తకాన్ని అతిథులు అందరూ కలిసి ఆవిష్కరించారు. అలాగే ప్రముఖ బౌద్ధ సాహిత్య వేత్త బొర్రా గోవర్ధన్ రచించిన బుద్ధ భూమి మాస పత్రికను కూడా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లికార్జునరావు, ప్రత్యేక అధికారి మెప్మా పీడీ సాయిబాబు, పలువురు సాహితీవేత్తలు, పరిశోధకులు పాల్గొన్నారు.